క్లుప్తంగా

ప్రశాంతంగా కొనసాగుతున్న పది పరీక్షలు

తాడ్వాయి (ఎల్లారెడ్డి) : మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు గణితం పరీక్ష రాశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులు, బాలికల గురుకుల పాఠశాలలో 134 మంది విద్యార్థులు, మండలంలోని కస్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 136 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

ఎన్నికల శిక్షణ కేంద్రం పరిశీలన



బాన్సువాడ : పార్లమెంట్ ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని శనివారం బాన్సువాడ ఆర్డీవో రమేశ్ రాథోడ్ పరిశీలించారు. ప్రభుత్వ ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులకు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. త్వరలో ఎన్నికల పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్డీవో తెలిపారు. శిక్షణ గదులతో పాటు స్ట్రాంగ్ గదులను ఆయన పరిశీలించారు. అనంతరం నియోజకవర్గంలోని పాతంగల్ వద్ద చెక్ పోస్టు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తహసీల్దార్ వరప్రసాద్, సర్వేయర్ అనీల్, కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలానికి చెందిన మాజీ సర్పంచ్‌లు శనివారం హైదరాబాద్‌లో బీజేపీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. మాజీ సర్పంచ్‌లు బొక్కానర్సారెడ్డి, పోరాజు,బాలచంద్రం, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌ల కుటుంబ సభ్యులు కృష్ణమూర్తి, శ్రీనివాస్, సాయిరెడ్డి, సాయిలు, లక్ష్మణ్, రవి తదితరులున్నారు.

సౌత్‌క్యాంపస్ విద్యార్థుల విజ్ఞాన యాత్ర



భిక్కనూరు : తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్ చరిత్ర విద్యార్థులు శనివారం విజ్ఞాన యాత్రలో భాగంగా హైదారబాద్‌కు వెళ్లారు. అక్కడి చారిత్రాత్మక ప్రదేశాలను విద్యార్థులు సందర్శించారు. గోల్కొండ కోట సాలార్‌జంగ్ మ్యూజియంతో పాటు భారత స్వాతంత్ర్య ఉద్యమం సంబంధించిన ప్రదేశాలను కట్టడాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో చరిత్ర హెచ్‌వోడీ అంజయ్య, అధ్యాపకులు డాక్టర్ రమేష్, డాక్టర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నివేదికలు ప్రభుత్వానికి సమర్పిస్తాం



రాజంపేట : ఇటీవల కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంట వివరాలను తయారు చేసి ప్రభుత్వానికి అందిస్తామని మండల వ్యవసాయధికారిని సుప్రజ్యోతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను ఆమె పరిశీలించారు. మండలంలో ఇప్పటికి 2,230 ఎకరాల పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. మరో రెండు మూడు రోజుల్లో స్థానిక ఏఈవోల సాయంతో పంట నష్టం వివరాలను పూర్తి స్థాయిలో సేకరించి నివేదికలను ప్రభుత్వానికి అంజేస్తామన్నారు.

ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలి



భిక్కనూరు : వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాలకు ప్రభుత్వం రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ గంగ్గల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయనికి రైతులు తరలివచ్చారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళులు



పట్టణంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్యకర్తలు



జిల్లా కేంద్రంలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. దేవునిపల్లిలోని భగత్‌సింగ్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నాయకులు నివాళులు అర్పించారు. భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు నివాళులు అర్పించారు.

నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం కామ్రేడ్ షహీద్ భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, జుక్కల్ నియోజకవర్గం అధ్యక్షులు సాగర్, మండల అధ్యక్షులు పిర్దోస్ తదితరులున్నారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతిని శనివారం గాంధారిలో నిర్వహించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో స్థానిక బీసీ వసతి గృహంలో భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మోజీరాం, నాందేవ్, శ్రీనివాస్ తదితరులున్నారు.



జుక్కల్‌లో..

బాన్సువాడ: బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నాగేళ్ల సాయికిరణ్ , బీజేపీ నాయకులు శ్రీనివాస్, యోగేష్, సాయిలు, బీర్‌గొండ, వెంకట్, సాయిబాబా, శ్రీనివాస్, హన్మాండ్లు తదితరులు ఉన్నారు.



జిల్లా కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో



గాంధారిలో..



బీర్కూర్‌లో..

పాఠశాలల్లో హోలీ సంబురాలు



గాంధారి మండలంలోని పాతంగల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో హోలీ సంబురాల్లో విద్యార్థులు



కోనబాన్సువాడ ఉన్నత పాఠశాలలో..



కొత్తపల్లి పాఠశాలలో..

గాంధారి(ఎల్లారెడ్డి) : మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యార్థులు హోలీ సంబరాలు జరుపుకున్నారు. సోమవారం పాఠశాలలకు సెలవు ఉండడంతో విద్యార్థులు శనివారమే హోలీ జరుపుకున్నారు.

బాన్సువాడ : పట్టణంలోని కోన బాన్సువాడ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ ప్రత్యేకతను టీచర్లు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

మాచారెడ్డి : మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు హోలీ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. సహజ సిద్ధమైన రంగులను స్వయంగా తయారు చేసుకున్న విద్యార్థులు రంగులతో హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.



కామారెడ్డి పట్టణంలోని కాకతీయ నగర్‌లో కామదహనం నిర్వహిస్తున్న కాలనీవాసులు

ఘనంగా కామదహనం

దోమకొండ : మండల కేంద్రంలో శనివారం రాత్రి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కామదహన నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్థానిక బురుజు, పనుగట్ల, సుభాష్‌చంద్రబోస్ విగ్రహం, పాత బీబీపేట రోడ్డు, శివరాంమందిర్ ప్రాంతాల్లో కామదహనం చేశారు. ఆదివారం హోలీ జరుపుకొనున్నట్లు సుబ్రమణ్యస్వామి ఆలయ అర్చకులు భావి కృష్ణమూర్తిశర్మ తెలిపారు.



దోమకొండలో..

పనిచేయని ధర్మకాంటతో ఇబ్బందులు

కామారెడ్డి రూరల్ : జంగంపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం వద్ద ఉన్న ధర్మకాంట వృథాగా మారింది. సుమారు ఏడాదిగా ధర్మకాంట పాడైనప్పటికీ పట్టించుకున్నా పాపాన పోవట్లేదు. దీంతో గోదాం నుండి రేషన్ షాపులకు సరఫరా చేసే బియ్యాన్ని ప్రైవేటు ధర్మకాంటల వద్ద తూకం చేయించుకుంటుండడంతో ఆర్థికంగా భారంగా మారుతోందని రైషన్ డీలర్లు పేర్కొంటున్నారు. జంగంపల్లి గోదాం నుండి 137 రేషన్ షాపులకు ప్రతి నెలా రేషన్ బియ్యం సరఫరా అవుతోంది. అంటే ప్రతి రేషన్ షాపు యజమాని ప్రైవేటు వేయింగ్ మిషన్ మీద తూకం వేయించుకుంటే ఒక్కొక్కరు రూ.100 చొప్పున చెల్లించాల్సి వస్తోంది. అంటే సుమారు రూ. 14 వేల వరకు చెల్లించాల్సి వస్తుంది.



జంగంపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద వృథాగా ఉన్న ధర్మకాంట

అదే జంగంపల్లి గోదాం వద్ద ఉన్న ధర్మకాంటను రిపేరు చేస్తే రూ. 30వేలలో పూర్తవుతుందని వెంటనే దానిని రిపేరు చేయించాలని రేషన్‌డీలర్లు కోరుతున్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



పెద్దకొడప్‌గల్(జుక్కల్): పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున జాతీయ రహదారిపై పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేస్తున్నారు. శనివారం మండలంలోని బేగంపూర్ చౌరస్తా 161 జాతీయ రహదారిపై వాహనాల్లో నగదు, మద్యం తరలించకుండా పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై కోనా రెడ్డి మాట్లాడుతూ రహదారిపై హైదారాబాద్ వైపు వెళ్లే వాహనాలను నిలిపి ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నమన్నారు. వాహనాలకు సంబంధించిన అన్నిపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తరలిస్తే స్వాధీనం చేసుకుంటామన్నారు. పోలీస్ సిబ్బంది రవి, తదితరులు పాల్గొన్నారు.

పోషకాల వివరాలను తెలియజేయాలి



మాచారెడ్డి : ప్రతి అంగన్‌వాడీ టీచర్ ఇంటింటికీ తిరిగి పోషకాల విలువల గురించి తెలియజేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధురి సూచించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తల్లిదండ్రులకు ప్రీస్కూల్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సౌందర్య, అంగన్‌వాడీ టీచర్లు విజయ, ఇందిర, సరిత,ఆయాలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

క్షయరహిత సమాజాన్ని నిర్మిద్దాం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : క్షయ రహిత సమాజం నిర్మిద్దామని ఐఎస్ఆర్‌డీ సమన్వయకర్త రాజేందర్ రావు అన్నారు. శనివారం మండలంలోని పద్మాజీవాడిలోని శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాలలో క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎస్ఆర్‌డీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



పద్మాజీవాడి సాయి విజ్ఞాన్ పాఠశాలలో విద్యార్థుల మానవహారం

25న సామూహిక నవదుర్గవ్రతం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి తూర్పు హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీశారదమాత ఆదిశంకర ఆలయంలో ఈనెల 25న సోమవారం పున్నమి సందర్భంగా ఉదయం 11 గంటలకు సామూహిక నవదుర్గవ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కే.మహిపాల్‌రెడ్డి తెలిపారు. నవదుర్గవ్రతం అనంతరం అన్న ప్రసాదం ఉంటుందని, భక్తులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తైబజార్ వేలం వాయిదా

బాన్సువాడ : బాన్సువాడ బల్దియా తైబజారు వేలం పాట వాయిదా పడింది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్నందున తైబజారు వేలం పాటను వాయిదా వేస్తున్న మున్సిపల్ కమిషన్ అలీం తెలిపారు. గతేడాది తైబజారు వేలం పాటలో మేకల సంత, రోజువారీ సంత, వారంతపు సంతను దక్కించుకున్న కాంట్రాక్టర్‌ల అగ్రిమెంట్ ఈనెల 31తో ముగుస్తుంది. ఎన్నికలు పూర్తయ్యే వరకు మేకల సంత, రోజువారీ సంత, వారంతపు సంతల నిర్వహణ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనే అంశంపై బల్దియా అధికారులు స్పష్టత ఇవ్వలేదు. తైబజారు వేలంపాట వాయిదా వేస్తున్నట్లు అధికారులు కాంట్రాక్టర్లకు సమాచారం ఇవ్వకపోవడంతో చాల మంది కాంట్రాక్టర్ తైబజారు వేలం పాటలో పాల్గొనేందుకు బల్దియాకు వచ్చారు. కొందరు కాంట్రాక్టర్లు తమకు ముందుగానే సమాచారం ఎందుకివ్వలేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



రాజంపేట : జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని రాజంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎర్ర ప్రణీత్ రెడ్డి నియామకమైనట్లు శనివారం వార్తలు అవాస్తవమన్నారు. రాజంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా తనని రెండోసారి నియమిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. అదే విధంగా యూత్ అధ్యక్షుడిగా అంకం కృష్ణారామ్‌ను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎర్ర ప్రణీత్ రెడ్డిని నియమించినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లోకి ఇద్దరు ఎంపీటీసీలు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని మెల్లకుంటతండా ఎంపీటీసీ సభ్యురాలు రమావత్ సుజాత, బొల్లారం ఎంపీటీసీ సభ్యురాలు ఓర లావణ్యతోపాటు బొల్లారం ఉపసర్పంచ్ ఓర ధర్మవీర్ శుక్రవారం రాత్రి ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

వెంకటాపూర్ నుంచి..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, రాములు, నారాయణకు ఎమ్మెల్యే కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా తదితరులున్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

'మా పార్టీకి నష్టం ఏమీ లేదు'



కామారెడ్డి అర్బన్ : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీని వీడినప్పటికీ తమ పార్టీకి ఎలాంటి సమస్యా లేదని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బి బాల్‌రాజు అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. పార్టీ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు హరిలాల్‌నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి స్వామి, ప్రతినిధులు సురేశ్ తదితరులున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని జల్దిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజు తల్లి పర్వవ్వ ఇటీవల మృతి చెందారు. శనివారం ఎల్లారెడ్డి ఎమ్మె ల్యే మదన్‌మోహన్‌రావు మృతురాలు కుమారుడు రాజును ఓదార్చారు. మండలాధ్యక్షుడు నారాగౌడ్, నాయకులు ఉన్నారు.

ఎల్లారెడ్డి : మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో ఇటీవల మృతి చెందిన జక్కి కాశీరాం కుటుంబాన్ని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు శనివారం పరామర్శించారు. జక్కి కాశీరాం ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్ మండలాధ్యక్షుల నియామకం



కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

కామారెడ్డి టౌన్/బిచ్కుంద/నిజాంసాగర్: జిల్లాలోని ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులను నియమించారు. డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ శనివారం అధ్యక్షుల జాబితాను ప్రకటించారు. జుక్కల్ నియోజవర్గ మండలాల అధ్యక్షుడు వీరే.. ధరస్వ సాయిలు(మద్నూర్), బస్వారాజ్ పాటిల్(డోంగ్లి), ధర్పల్ గంగాధర్ (బిచ్కుంద), అలె మల్లికార్జున(నిజాంసాగర్), మహీందర్ రెడ్డి (పెద్దకొడప్‌గల్), మాలేపాటి సంజయ్ కుమార్ (జుక్కల్), రవీందర్ రెడ్డి (మహమ్మద్ నగర్), హనుమండ్లు (పిట్లం). ఎల్లారెడ్డి నియోజకవర్గ మండలాల అధ్యక్షులు వీరే.. కుర్మ సాయిబాబా(ఎలారెడ్డి), బుర్ర నారాగౌడ్ (లింగంపేట్), శ్రీధర్ గౌడ్ (నాగిరెడ్డిపేట), జూకంటి సంగారెడ్డి(సదాశివనగర్), మోహన్ నాయక్(తాడ్వాయి), యాదవ్ రెడ్డి(రాజంపేట), గొల్లపల్లి లక్ష్మాగౌడ్(రామారెడ్డి) మండలాల అధ్యక్షులను నియమించారు.

సంక్షిప్తం

నూతన కార్యవర్గం ఎన్నిక

బాన్సువాడ : తాడ్కోల్ శివారులోని డబుల్ బెడ్ రూం కాలనీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా లింగాల కృష్ణారెడ్డి, అధ్యక్షుడిగా సుదర్శన్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా మహేష్‌కుమార్, సామల రఘు, సిరాజ్, ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి, కోశాధికారిగా ఏసాల బాల్‌రాజ్ ఎన్నికయ్యారు.

బూత్ కమిటీల ఎంపిక

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారం, కామిశెట్టి పల్లి గ్రామాల్లో శనివారం బూత్‌స్థాయి కమిటీలను బీజేపీ మండల అధ్యక్షులు సున్నం సాయిలు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ సుధాకర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి మేకల రాములు, నాయకులు కంది మల్లేష్, చీకోటి కిషోర్, పవన్ తతదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

కామారెడ్డి టౌన్ : శ్రీరామ్ సేవా సమితి కామారెడ్డి ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ నాల్గో సంవత్సరం చదువుతున్న లింగంపేట మండలం అయ్యవారిపల్లి తండాకు చెందిన గిరిజన విద్యార్థిని స్వర్ణకు పుస్తకాలను పంపిణీ చేశారు. రూ.10 వేలకు పైగా విలువ చేసే ఈ పుస్తకాలను విద్యార్థిని తండ్రి శ్రావణ్‌కు శనివారం జిల్లా కేంద్రంలో అందజేశారు. సభ్యులు గందే నర్సింలు, ఉప్పల గిరిధర్, కిషన్, సునీల్, సురేష్, శ్రీనివాస్, కృష్ణ తదితరులున్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



రామారెడ్డి : రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రామారెడ్డి జీపీ సిబ్బందికి శనివారం దుప్పట్లు వంట సామగ్రి అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు అండగా నిలుస్తామని డాక్టర్ లింబాద్రి అన్నారు. కార్యక్రమంలో రవీందర్, మాజీ సర్పంచ్ దండబోయిన సంజీవ్, రంగు రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలో కూలీలు చేస్తున్న ఉపాధి పనులను శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. కూలీల హజరు మస్టర్లను ఆయన తనిఖీ చేశారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటలకు పనులు చేయాలని పగటి పూట పనులు చేయవద్దన్నారు. అనంతరం ఎంపీడీవోను సన్మానించారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని పశువుల వైద్య సిబ్బంది సురేశ్ తెలిపారు. శనివారం మండలంలోని బేగంపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 110 ఆవులకు, 105 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 30 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.